ఫస్టుగ్రేడ్ కాలేజీ అనుబంధం.

6 పేజీలు అర్ధణా M. R. No. 3152

# జమీన్ రైతు

13 సంపుటము.
25 సంచిక అనుబంధము.

22-6-42 సోమవారం

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

## నెల్లూరు ఫస్టుగ్రేడ్ కాలేజీ

రాజాగారిని, కమిటివారు అవమాన పరచినారన్నది కర్తీలేనిఅబద్ధం. కోర్టు రాజీనామా సమయంలో రాజాగారికి 4 సీట్లుమాత్రం యిస్తే చాలునంపే ఆలాయిచ్చారు. అంతేగాని కమిటి నిర్మాణాదికంలో తమకు జోక్యముండాలన్న ప్రసక్తేలేదు. అందుకు నిదర్శనం - రాజీనామా కోర్టులో దాఖలు చేయుటకుముందు, కమిటీవారు మీటింగుజేసి మున్ముందు కమిటీ నిర్మాణవిషయములో మార్పులు చేయుటకు కమిటీ వారికుండు హక్కుకు భంగం లేకుండా రాజీషరత్తుకు వప్పుకొనవలెను'' అని తీర్మానించియున్నారు. ఈతీర్మానానికి రాజాగారి ప్రతినిధులందరు సమ్మతిని వెలిబుచ్చుచు వారు సమ్మతించినట్టు వ్రాసి మినిట్సులో చేవ్రాలుగూడా చేసియున్నారు.

తర్వాత జరిగిన కమిటీ విధానపు మార్పు నకలు రాజాగారికిగూడా పంపబడింది. తర్వాత మీటింగుల్లోగాని, దర్మిల్లా రాజాగారు కాలేజి సభలో మాట్లాడుతూ ఫస్టుగ్రేడు కాలేజి ప్రశక్తికి తెచ్చినపుడుగాని, తర్వాత స్కీమువారికి పంపినప్పుడుగాని, కమిటీ ప్రధమవిధానమార్పు ప్రకారంఎలెక్షన్ జరిగినప్పుడుగాని, రాజాగారి ప్రతినిధులవల్లగాని, రాజాగారివల్లగాని ఏయాక్షేపణ రాలేదు. కావున రాజాను అవమానపరచింది అబద్ధం. ఇంకా కమిటీవారు ఇంటర్వ్యూను కోరితే దాన్నినిరాకరిస్తూ, ఏవరో ఒక ఉద్యోగిద్వారా వ్రాయించిన వుత్తరంతో కమిటీనే నిజంగా రాజాగారు అవమానించారు.

---

### ప్రవేశము.

తే 2-6-42 దిన "కేసరి" ప్రతికలోను, తే 14-6-42 దిన "ఆంధ్రప్రజ"లోను వి. ఆర్. కాలేజీ కమిటీవిషయాలు వ్రాయబడి ఉన్నాయి. వాటి రెంటిలో చెప్పబడ్డభావం ఒక్కటే. కమిటీవారు, ఫస్టుగ్రేడు కాలేజీగా చేయువారెవన్న ప్రయత్నంలో, రాజాగారికి అపకారం అవమానం చేసినారనే,

దోషం ఎవరిదయింది, వక్లిక నిర్ధారణ చెయ్యాలి. నిజం నిలకడమీద తేలకమానదు. ఎంత అఘాయిత్యం చేసినప్పటికిన్ని, సుట్టనుదకు అబద్ధము దానినిజస్వరూపంతో బయటపడితీరుతుంది. వాస్తవపరిస్థితులు ప్రజలందరు తెలుసుకొనుటకే, నిజస్థితివ్రాస్తున్నాను.

మన విద్యాలయము 1920 సంవత్సరంవరకు ఉన్నత పాఠశాలగానే ఉండింది. అప్పట్లో కమిటీలో పదిమంది ఉండినారు. ఇద్దరు ప్రాతవిద్యార్థులవలన ఎన్నికచేత నియమింపబడేవారున్నూ, ఇద్దరు ఏలినవారి చిత్తానుసారం పంపబడేవారున్నూ, అద్దరు అప్పట్లో అలులలో ఉండే కమిటీవారిచే ఎన్నుకొనబడేవారున్నూ, అయివున్నారు. కాలేజీగా 1920-వ సం॥రంలో మారినప్పుడున్ను, కమిటీ అభ్యర్థుల అగ్రసంఖ్యను పదుగా తగ్గించి, ప్రిన్సిపాల్‌ను కమిటీమెంబరుగా ఉండునట్లు విధానం మార్చబడినది.

### విధానమార్పు

అప్పటి కమిటీవిధానము చాలా సంవత్సరముల నాటిది కాబట్టి, దానిని మార్చవలెనని ఉద్దేశించి, కమిటివారు 1926-వ సం॥రాన ఉపసంఘం నొకదానిని ఏర్పరిచారు. ఉపసంఘం రిపోర్టు 1927-వ

సం॥రంలో కమిటీకి పంపబడింది. 1929-వ సం॥లో కమిటీవారు ఆలోచించారు. రాజాగారి ప్రతినిధుల సమ్మతితోను, ఏకగ్రీవంగా మార్పులు కమిటీవారు చేశారు. ఈమార్పుల ప్రకారం కమిటీ పదిమంది బదులు పంద్రెండుగురుతో కూడిఉండవలసినదిగాను, వీరిలో రాజాగారి నామినీలు యిద్దరుమాత్రమే ఉండవలసినట్లున్నూ, ప్రాతవిద్యార్థుల తరఫున ఇద్దరికి బదులు నలుగురు ప్రతినిధులు ఎన్నుకొన బడవలసినదిగానున్నూ, ప్రిన్సిపాలు అధికారరీత్యా సభ్యుడుగా ఉండవలసినదిగాను, మిగత ఐదుగురు అప్పుడు అమలులోఉండేకమిటీవారు కో-ఆప్టు చేయవలసినదిగానున్నూ, ఏర్పాటు కాబడ్డది. ఈమార్పు ప్రకారం, ప్రాతవిద్యార్థుల ప్రతినిధులు నల్గురు, రాజాగారి ప్రతినిధులు ఇద్దరు అయినారు.

కాలేజీ పరిపాలన విధానంలో, ఏలాటి మార్పులు చేయవలెనన్నా, అట్టిమార్పులు చేయడానికి అధికారం కాలేజీ కమిటీకి మాత్రమే వుంటున్నది. ఇంకెవ్వరికి లేదు.

## రాజాకు తెలిపారు

1929 వ సంవత్సరంలో చేసిన విధానమార్పులు సొసైటీ రిజిస్ట్రేషన్ ఆక్టుననుసరించి జాయింటు స్టాకు రిజిస్ట్రారువారికిన్నీ, యూనివర్శిటీవారికిన్నీ అప్పుడే పంపబడినవి. ఈమార్పులను రాజాగారి ప్రతినిధులుగాని, రాజాగారుగాని ఎప్పుడు ఆక్షేపించి యుండలేదు.

## 13 ఏండ్లకా?

ప్రాతవిద్యార్థుల ప్రతినిధులసంఖ్య నాల్గునకు ఎక్కించి, రాజాగారి ప్రతినిధులసంఖ్య రెండుగానే నిల్పివుంచడంలో రాజాగారిని "అవమానించినట్లుల య్యెనదని రాజాగారు తలంచిరి" అని "ప్రాతవిద్యార్థి" "కేసరి" లో ఏ ఆధారంమీద వ్రాశారో: అయనే చెప్పాలి. ఈవిధానమార్పు జరిగి 13 సంవత్సరాలయింది. పదకొండు సంవత్సరాలు అములులోవుంది. ఈనాడు యీ "ప్రాతవిద్యార్థి" తప్ప మరెప్పుడు, మరెవ్వరు ఈలాటి ఆక్షేపణ చేసియుండలేదు.

సెకండుగ్రేడు కాలేజీ స్థాపనయిన తొమ్మిది సంవత్సరాల తరువాత కాబడ్డది ఈకమిటీ నిర్మాణమార్పు. ఎప్పుడు ఏలాటి ఆక్షేపణలేకుండా నల్గురు ప్రాతవిద్యార్థుల ప్రతినిధులతోను, ఇద్దరు రాజాగారి ప్రతినిధులతోను 1929 సంవత్సరము నుండి, పదమూడువేండ్లు యావన్మంది సమ్మతితో 1940 సంవత్సరంవరకు ఈమార్పు విధానం అములుజరిగింది.

## ఎన్నికలలో నిరాక్షేపణ

ఈకాలములో ఎన్నికలు జరిగాయి. ప్రాతవిద్యార్థులు నలుగుర్ని ఎన్నుకొన్నారు. రాజాగారు ఇద్దర్ని పంపారు. కథ మామూలుగాజరిగిపోయింది.

ఈసందర్భాలలో, "ప్రాతవిద్యార్థి" "కేసరి" లో "సెకండుగ్రేడు కాలేజి ఏర్పడినప్పుడు రాజాగారికిని, ప్రాతవిద్యార్థులకును కమిటీలో సమానసభ్యులు వుండవలెనని స్పష్టంగా నిర్ణయించబడి అంగీకరించ బడెననియు" అనేమాటలకు ఆధారమేలేదు.

## 42 సం॥ మే వరకు ఆక్షేపణలేదు

ప్రాతవిద్యార్థులసంఖ్య రాజాగారి ప్రతినిధుల సంఖ్య సమానంగానుండవలెనని మొదటసారి బైటబెట్టింది. 1942 వ సంవత్సరము మేనెల మూడవవారంలో.అంతకుముందు ఎవ్వరితలలలోను ఈ అభిప్రాయం ఉండలేదు.

## కోర్టువ్యాజ్యం

ఇక కోర్టు వ్యాజ్యంసంగతి నిజస్థితి తెలియచేస్తా. ఇది జిల్లాకోర్టులో అసలు నెం 12/1940 రు వ్యాజ్యం. దీనికథ ఇది:—

ప్రస్తుతపు రాజాగారి తాత (తండ్రి తండ్రి) 1884 సంవత్సరంలో రు 15,000 లు, 1888 వ సంవత్సరంలో రు 35,000 లు, కుల్లు రు 50,000 మన సంస్థకు ఎండోమెంటుగా ఇచ్చారు. (దీని వివరాలు మరికొన్ని చివర వివరిస్తా)

## స్వంత ధనమా?

ఇప్పటి రాజాగారు 1938 వ సంవత్సరంలో ఈధనం తన స్వంతద్రవ్యంకింద విత్డ్రా చేయడానికిసమకట్టినారు. నెల్లూరు కోఆపరేటివుడిస్ట్రిక్టుబ్యాంకులో డబ్బు ఉండింది. బ్యాంకువారికి ఆడబ్బు తనకు ఇచ్చివేయమని దరఖాస్తు పెట్టారు. డబ్బు వారి స్వంతం కాదనిన్నీ, కాలేజికి సంబంధించిన ఎండోమెంటు అనిన్నీ, రాజాగారు తీసికొనిపోవుటకు హక్కులేదనిన్నీ కమిటీవారు ఆక్షేపించినారు. ఆక్షేపణ బ్యాంకువారికిన్నీ, రాజాగారికిన్నీ తెలిపారు. తన స్వంతమని రాజాగారు, కాదని కమిటీవారు వివాదపడ్డందున బ్యాంకువారే ఉభయులమీద ఇంటర్ప్లీడరుదావా తెచ్చారు జిల్లాకోర్టులో.

## అకారణం కాదు.

అంతేకాని, కేసరిలోప్రాతవిద్యార్థి వ్రాసినట్లు, 1929 వ సంవత్సరములో చేసిన నిర్మాణమార్పును బట్టి ప్రాతవిద్యార్థులకునాలుగుసీట్లు, రాజాగారికి రెండుసీట్లు యేర్పడినందుకుగా తగాదా యేర్పడ్డట్లున్నూ, ఈ తగాదా కోర్టుదాకా వెళ్లినట్లున్నూ మొదలగు విషయములు అసత్యము. వీరితాతగారు కాలేజీకిఇచ్చిన ద్రవ్యము తనదేనని రాజాగారు చెప్పినందువల్లనే ఆతగాదాయేర్పడ్డది.అందువల్లనే కోర్టుకు ఎక్కింది. మరేమీ కాదు.

## రాజీ

వ్యాజ్యం కోర్టులో పడిన పిమ్మట, రాజీమాటలు మాట్లాడినారు. పెద్దమనుష్యులయెదుట మాటలు జరిగాయి. కమిటీ అడ్వకేటు శ్రీ లి. రామస్వామయ్యగారు సమక్షంలో ఉండినారు. రాజాగారి తరఫున వారివకీలు శ్రీ వి. వేదాంతాచారిగారు మాటలు సాగించినారు. కమిటీ మెంబర్ల తరఫున ముఖ్యంగా ఎ.సి.రెడ్డిగారు, శ్రీ రావు సాహెబు వక్కేటి విశ్వనాథరావుగారు, శ్రీ రేబాల దశరథరామిరెడ్డిగారు, శ్రీ వి. టి. గోపాలచార్లుగారు మాటలలో పాల్గొన్నారు. రాజీలో జడ్జీ మ్యాథొరోరగారుకూడా సహాయపడ్డారు.

రాజీలో మాట్లాడిన వివాదసారాంశములు, వాటి పరిష్కారములు ఈక్రిందివిధముగా ఉన్నాయి.

## పరిష్కారం

(1) మొదటి వివాదం, రు 50,000 లకు సంబంధించింది. రాజాగారు వారి వాదం వదులుకొని యీద్రవ్యం ట్రస్టుద్రవ్యంగా పరిగణింపబడవలసినట్లున్నూ, దానిని 'విత్డ్రా' చేయుటకు ఎవ్వరికిహక్కు ఉండకుండాఉండవలసినట్లున్నూ, రాజాగారు - వారిసంతతివారు - ట్రస్టీగాఉండవలసినట్లున్నూ, దానిమీద వసూలుకాబడే వడ్డీని ట్రస్టీగారు అప్పటికప్పుడే ఆద్రవ్యాన్ని పొందవలసిన కాలేజీకమిటీకి ఇచ్చివేయవలసినట్లున్నూ పరిష్కరించారు. అందరు ఒప్పుకున్నారు.

## స్థానాలు

(2) రాజాగారి తరఫున వారి వకీలు వేదాంతచారిగారు, కమిటీ సీట్లుసంఖ్య పంద్రెండు

(4) వెంకటగిరి రాజా గారి కోర్కె మేరకు యూనివర్సిటీలెక్కలలో మొదటినుండి ఈ ద్రవ్యము ఎండోమెంటు క్రింద సమూదుకాబడి యున్నది.

(5) ప్రస్తుతం రాజా గారి తండ్రిగారు, కమిటీకి ఇదివరలో వ్రాసిన జాబులో, ఈ మొత్తము మీదవచ్చే వడ్డీని, కాలేజీకిమాత్రమే వినియోగించ వలసినట్లు సెలవిచ్చియున్నారు.

(6) జిల్లాకోర్టు రాజీనామా డిక్రీలో ఎప్పుడు వచ్చే వడ్డీ అప్పుడే కమిటీవారికి ఇవ్వవలసినట్లు స్పష్టముగా చెప్పబడి యుండినను, రాజా గారు సదరువడ్డీ మొత్తంను తానుతీసుకొనుచు కమిటీవారు యెన్నిమారులో వారికి రిమైండర్లు చేసినను, డిక్రీ మొదలుకొని, ఇంతవరకు ఒక రాగిదమ్మిడీ కూడా రాజా గారు నొక్కాలుకు చెల్లించియుండ లేదు. డిక్రీకిముందు 8 సంవత్సరములవడ్డీ రాజా గారు ఇంకను చెల్లించలేదనియు, వేదాంతాచారి గారి జాబు వున్నదనిదనియూ ఇదివరలో చెప్పబడియున్నది.

(7) రాజీనామా డిక్రీప్రకారం ట్రస్టీ రాజా గారు అయితే బెనిఫిషరీ కాలేజీ కమిటీవారు. ద్రవ్యముమీదవచ్చెడి వడ్డీకి కమిటీవారే స్వతంత్రాధికారులు. అట్టిసందర్భములలో కమిటీవారు కాలేజీకి వినియోగించ వలయునని చేసిన తీర్మానము చేయుటకు వారికి హక్కు లేదనియూ, వినియోగించే హక్కుకూడా ట్రస్టీ రాజా గారిదేనని యు చెప్పుట సమంజసముకాదు.

(8) కాలేజీకి మాత్రమే వినియోగించవలెనని చేసిన తీర్మానము ఈ క్రింది కారణముల వలన ఒప్పిదమగుచున్నది.

(అ) హైస్కూలు ఇతరద్రవ్య సహాయముతో అవసరములేకుండా జరుగుచున్నది. అంటే స్వయంపోషకంగా ఉన్నది. సెకండు గ్రేడు కాలేజీ పెట్టినప్పుడు అది స్వయంపోషకమగునంతవరకు లోటులను తాను భరించెదనని యూనివర్సిటీవారికి రాజా గారు చెప్పియుండియూ కొన్ని సంవత్సరముల లోటును వారు భరించలేదు. ఆ సంవత్సరములలో హైస్కూలులో మిగులు (సర్ ప్లస్) ద్రవ్యము కాలేజీకి కమిటీవారు వినియోగించియున్నారు. హైస్కూలు స్వయంపోషకముగా ఉన్నదిగాన కాలేజీ ఫస్టు గ్రేడు పెట్టినతర్వాత కొన్ని సంవత్సరముల వరకు స్వయంపోషకంగా వుండలేక పోవచ్చునుగ. గాన కమిటీవారు వడ్డీని కాలేజీకి వినియోగించ తీర్మానించుటలో ఏలాటిఅక్రమముఅసమంజసము లేదు.

(ఆ) ఆంధ్రప్రజ "శ్రేయోభిలాషి" ద్రవ్యము సెకండుగ్రేడు కాలేజీకి వినియోగించవలెగాని, ఫస్టుగ్రేడు కాలేజీకి వినియోగించుకొట్లు అని చేసిన వ్యాఖ్యానము, విమర్శ లేకుండా ఖుర్చులతో త్రోసివేయదగినదేను. దీనికి అపీలుగాని, రివిజను గాని లేదు.

(ఇ) కమిటీవారి తీర్మానము రాజా గారి తండ్రిగారి జాబులోని కోర్కెలకు అనుగుణ్యముగా ఉన్నది.

చెప్పవలసినదంతయూ దాదాపుగా చెప్పినాము. అక్రమము ఎవ్వరిది? "వక్రమార్గము" త్రొక్కింది ఎవ్వరు? రాజా గారిని కమిటీవారు అవమానించారా? లేక రెండుమాట్లుడచ్చినను నిరాకరించి రాజా గారేకమిటీవారిని అవమానించారా? సామాన్యముగా ఒకరు మరిఒకరిని ఇంటర్వ్యూ కోరినప్పుడు, ఇంటర్వ్యూయిచ్చి, ఎదటిపక్షం చెప్పేది విని, సంప్రతించవలెనేగాని, ఇంటర్వ్యూనే నిరాకరించుట ధర్మవిరుద్ధము, ఆచార విరుద్ధము.

కావున "కేసరి" లోని వ్రాతలు పాతవిద్యార్థివో, పక్షపాత విద్యార్థివో! పాఠకులే నిర్ణయించాలి.

—మరొక పాతవిద్యార్థి.

## కడపటి వార్తలు:

డబ్బు ఒకవేళ కమిట్టీవారు తెచ్చినా, యూనివర్సిటీవారు ఫస్టుగ్రేడు కాలేజీకి అనుమతించకూడదనీ, అట్లా అనుమతిస్తే యూనివర్సిటీ మీద రాజా గారు దావావేస్తారనీ బెదిరిస్తున్నారట. ఒకవేళ దావా వేస్తానంటే మంచిచెడ్డలాలోచించకుండా బి. ఏ. బి. యల్. అయిన వైస్ చాన్సలరు గారు బెదరవలసిందేనా?

★

టవునులోని పెద్దలంతా చేరుతున్నారు రాత్రిగా కథనడిచేట్టు చూడాలని అందరియత్నం.

★

ఒకవేళ ఫస్టుగ్రేడు కాలేజి నేడు విఫలమైందంటే డబ్బుదొరక్క కాదు. రాజా గారి అడ్డం వల్లనే విఫలంకావాలి. కాని ఇంత అపనిందను రాజా గారు నెత్తిన వేసుకుంటారా?

### ఫస్టుగ్రేడ్ కాలేజీకి విరాళాలిచ్చిన దాతలు.

| | |
|---|---|
| 1. శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు | రు 7500 |
| 2. ,, దువ్వూరు నారాయణరెడ్డిగారు | రు 2500 |
| 3. ,, పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు | రు 1500 |
| 4. ,, ఇరువూరు వెంకురెడ్డిగారు | రు 1000 |
| 5. ,, అత్తివరపు వెంకట్రామిరెడ్డిగారు | రు 1000 |
| 6 ,, వెల్లకూరు దశరథరామిరెడ్డిగారు | రు 1000 |
| 7. ,, గూడూరు సత్రదానం | రు 1000 |
| 8. ,, వీనుగ రాఘవరెడ్డిగారు ఇప్పటి చందా రు 750, తక్కువపడితేయిస్తానన్నది రు 250 | రు 1000 |
| వ్యూహాలో వున్నవి. | |
| 9. ముస్లిము న్యాయవాదులు | రు 3000 |
| 10. బుచ్చి, బెజవాడ మేనకూరులు కలిసి | రు 4.00 |
| 11. దశయ్య, వెంకయ్య, వగైరా మోపూరు దాతలు | రు 4000 |
| 12. కలాలపట్టయ్య సోదరులు | రు 2000 |
| 13. గూడూరులో యింకా | రు 3000 |
| పట్టిమీద వచ్చినవి, వచ్చేనున్నవి | రు 32000 |

ఇంకా చూడవలసిన దాతలు కరటంపాటి వారేమి, దేవరపల్లివారేమి, బంగారూరువారేమి, ఆడపాలవారేమి, కొద్దారెడ్డిగారేమి, వైస్ ప్రెసిడెంటు గారేమి, రంగూన్ శెట్టిగారేమి, హైదా సుబ్బరామయ్యమున్నగు వైశ్యదాతలేమి, రెండువందల మంది పల్లెల బృందమేమి, మహబూబ్ ఖాన్ మున్నగు ముస్లిం పెద్దలేమి, ఆల్లాడిగారేమి, తాలూకాల్లో సుప్తంగావుండే ఎంతోమంది దాతలేమి వీరంతా చూడవలసియున్నది.

కావున జిల్లాలో ధనం దొరకదనే కొరత అక్కరలేదు. కాని రాజాసాహెబ్ లవారు అంత వరకు రానిస్తారా అనే చివర దింపుడుకళ్లాం ఆశ మమ్ములనింకా బాధిస్తున్నది.

★

చివరతెలిసిన వార్త ప్రకారం రు 30, వేల వరకు కాకితంమీద పడ్డదనీ, ఇంకా రు 20 వేలు సులభంగా లభ్యపడుతుందనీ తెలుస్తూంది.

# ఇవ్వలేదు

(1) రాజీనామా నాటికి రు 50 వేలకు రావలసిన వడ్డీ యివ్వలేదు.

(2) రాజీనామా ప్రకారం యివ్వవలసిన పర్మిల్లా వడ్డీ యివ్వలేదు.

(3) కాలేజీకి లోటుబడ్జెట్టున్నను యిస్తానన్న ప్రకారం కొన్ని సంవత్సరాలు యివ్వలేదు.

(4) కాలేజీబిల్డింగ్‌కు రు 60 వేల రూపాయలు యిస్తానని చెప్పి, కమిటీవారు ఖర్చుపెట్టి ఇంజనీయరు చేత ప్లానులు తయారుచేయించి పంపితే, ఆ వాగ్దానప్రకారం బిల్డింగుగూడా కట్టించి యివ్వలేదు.

(5) కమిటీవారు అన్ని విషయాలు సమక్షంలో మాట్లాడడానికి దర్శనానికి అనుమతి కోరుతూ ఉత్తరంవ్రాస్తే, చివరకు దర్శనంగూడా యివ్వలేదు.

---

## వైస్‌చాన్సలరు వచ్చాడు కథ నడుస్తున్నది.

సిండికేటు తీర్మానప్రకారం ఆంధ్రయూనివర్శిటీ ఆక్టింగు వైస్‌చాన్సలరున్నూ, యం. యల్. సి. గారున్నూ అయిన లక్కరాజు సుబ్బరావు బి. ఏ. బి. యల్. (కాకినాడ) గారు 21 తేది సా॥ నెల్లూరువచ్చారు. శ్రీ రాజాసాహెబులవారు ఈదినం (తే 22 ది) ఇచ్చుటకువస్తారు. శ్రీ రామచంద్రారెడ్డిగారు గూడా వస్తారు. పొడి అతికవలసిన భాగం ఎక్కువగా రెడ్డిగారిమీదను, వేదాంతాచారిగారి మీదను ఉన్నది. విశాలంగా ఆలోచించవలసిన భారం రాజాసాహెబులవారిమీదనూ ఉన్నది. మాటపట్టింపులను, కొద్ది తేడాలను సమదుకోవలసిన భారం కమిటీవారిమీదనుకూడ ఉన్నది. శుభాశీతలు చేయవలసిన భారం వైస్‌చాన్సలరుమీద నేఉన్నది. వీటిన్నిటిని సరిచేయవలసిన బాధ్యత దయామయుడగు భగవంతుని మీద ఉండనే ఉన్నది.

---

# బహిరంగ లేఖ

శ్రీ రాజాసాహెబ్‌ల వారికి:—

మకాం: దిగ్గామిట్ట, నెల్లూరు.

రాజశేఖరా!

తమసంస్థానం ఆనాటినుండి విద్యా విషయంలో ఆంధ్రదేశంలో తలమానికంగా వున్నది. మేరికల్లాంటి కవీశ్వరులుగూడా ఒకనాడు తోకముడుచుకున్నారు నీ విద్వత్సింహాసన ప్రతిభకు. శ్రీనాథ కవిసార్వభౌముడుగూడ వాకిలెత్తి గద్గదకంఠంతో,

"ఎటుల మెప్పించెదో నను యింకమీద
రావు సింగమహీపాలు దీవిశాలు నందు
కొలువున నిలకొని యుండి నీవు సరస
సద్గుణ నికురాంబ! శారదాంబ!"

అని సరస్వతీదేవికాళ్లమీదపడ్డాడు సర్వజ్ఞ సింగముని సింహాసనం ముందుకొచ్చి. నీ తాతగూడ "సర్వజ్ఞ సింగమ సార్వభౌముని గద్దెయెక్కినవారా" అనిపించుకొన్నాడు. ఆహా! ఎంతటిది నీ సింహాసనచరిత్ర.

అందుమంచే వారస్వతీ శారదాదేవి హైస్కూలు, కాలేజీ నామములతో నీ సింహాసనాన్ని కాగలించుకొన్నది. ఉచితజ్ఞుడైన నీ తాత మహాభాగ్యమని కళ్లకద్దుకొని ఆమె కోరిన అర్ధగిరాలంకారాలిచ్చి రాజమర్యాదలతో ఆదరించాడు. పోతన కిశోరి భీషణవాక్యాలకు (అల్ల కర్నాట ......కిమ్మ త్రిశుద్ధిగ నమ్మ భారతీ) దద్దరిల్లి.

నీ తాత స్వర్గాన్నలంకరించిన తర్వాత ఆమెకు రాజమర్యాదలు జరగలేదుగదా! సాధారణ మర్యాదలుగూడ జరిగలేదట విలువ తెలియని నీ కొంతె ఉద్యోగిగణంముందు. కాని యీదినం వరకు ఆమె నోరుమెదిపి తన అవజ్ఞతను చెప్పలేదు.

నీ క్రిందివారు ఆమెను ఈనాటికి రిచ్చకిడ్చారు. కాని ఈతరుణంవరకుకూడా ఆమె నీసింహాసనం కాలుబట్టుకొని వదలకున్నది.

ఇది చివరనిముషం. ఆమెను ఓదార్చి పూర్వోదాహృత మర్యాదలతో రాజనగరికి కొంపోయి సేవించుకో, అనవుల పాల్జేతువో, అది నీచేతిలో మున్నది. "కలకంఠ కంఠి కన్నిరొలికి" తేనే సిరియింట నుండనొల్లదన్నాడు శాస్త్రకారుడు. ఈ విద్యారూపిణీయగు ఈ "కలకంఠ కంఠి కన్నిరొలికి"తే యిక విద్యాప్రళయమే వస్తుంది ఈ మండలానికి. కాదు- ప్రపంచానికి. ఆమె అక్షరరాలంకారాలకంటే అపరాభిమానానే ఎక్కువంటున్నది.

ఆ మహాతల్లిని ఆదరించువారు లేరని కాదు ఆమె విచారపడుట: ఇంత పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్న నీ సింహాసనాన్ని వదలిపోలేకనే పరితపిస్తున్నది.

రాజా!

ఆమహాతల్లి యొక్క సేవకులందరి ఈర్ష్యాసూయలతో నీవు ఆమాతృస్వరూపిణిని పూజించక తిరస్కరిస్తే తాని శాశ్వతాపయశాన్ని నీవుగాదు నీసింహాసనం భరించవలసియుంటుంది. ఆకళంకాన్ని స్వర్గంలోవున్న విద్యాప్రకాశులు నీపెద్దలు విని వంశానికి దాపరించిన అపయశమ్మునకు కన్నీరు పదలెదరు. నీచే వదలబడు తల్లిదోరణం తో తృప్తిబొందితిరించవలసిన పెద్దలు, ఆత్మవ్రతాట చేయరాసివని.

సర్వజ్ఞ! నీ పూర్వులు చెరువులు త్రవ్వారు, కాల్వలు త్రవ్వారు, బావులు త్రవ్వారు, సత్రాలు కట్టించారు, అగ్రహారాలు చేశారు, కృతులు వ్రాశారు, కృతులందుకొన్నారు, విద్యాశాలలు స్థాపించారు. శాశ్వతపుణ్యాలోకాన్ని పొందుతున్నారు.

తమరు ఏదీ యింతవరకు చేయలేదు. పోనీ "పరదత్తాను పాలనం" అంటే- ఇతరులు చేసింది పాలించడం మరీ పుణ్యమన్నారు శాస్త్రకారులు. కావున వ్యక్తిద్వేషాలతో, మాటపట్టింపులతో, శాశ్వతులుగానట్టి ఏ పరాయివ్యక్తులపట్ల దురభిప్రాయంతోనో శాశ్వతమైనవిద్యాసంస్థను తాము విడనాడకుందురని 16 లక్షల మండలీయుల తరఫున సవినయంగా ప్రార్థిస్తున్నాము.

—'జమీన్‌రైతు'

Printer, Publisher and Editor:
N. V. Rama Naidu, Zamin Ryot
Power Press, Nellore.

స్థానములలో రాజాగారికి నాల్గుస్థానములు ఇచ్చివేయవలసినదిగా కోరినారు. పెద్దమనుష్యులు చెప్పినమీదట, అందరిసమ్మతితో, కమిటీకుల్లు సంఖ్యను పదునాల్గుగా హెచ్చించవలసినట్లున్నూ, హెచ్చించబడిన రెండుస్థానములు రాజాగారికి ఇచ్చివేయవలసినదిగానున్నూ తీర్మానించబడినది. అనగా రాజాగారికి ఇదివరకటి రెండుస్థానములుగాక, మరి రెండుస్థానములు లభించినవి.

### కమిటీకి అధికారం

ఈతీర్మానము కాబడ్డప్పుడు, ఒకవిషయము స్పష్టముగా అంగీకరించుకున్నారు. అది ఏమంటే:- ఇతర ఎన్నికల స్థానములలో యథాప్రకారం నిర్మాణమార్పులుచేసే అధికారంకమిటీవారికి ఉండవలసినదని. నిజానికి రాజీనామాకోర్టులోదాఖలు చేయడానికిముందే, కో అప్టెడు స్థానములు అయిదునుండి మూడుకు తగ్గించవలసి నట్లును, తగ్గించబడిన రెండుస్థానములు పాతవిద్యార్థుల కివ్వవలసినట్లున్నూ అనుకున్నారు. అప్పుడు శ్రీ వేదాంతచారిగారు, శ్రీ కేశాల దశరథరామరెడ్డి తోను, ఇతరులతోను "రాజాగారికి నాల్గుస్థానములు రావడమే నాకుకావలసింది. మిగతి స్థానముల విషయములో ఎట్లుసర్దుకున్నా నా అక్షేపణలేదు" అని చెప్పినారు. కాని ఇప్పుడు 1942 సం॥రం మే నెలలో తాను అట్లు అనలేదని ఆచారిగారు అంటారు. ఈ అనుకున్న మార్పు రాజీనామాడిక్రీ తర్వాత చేసుకోవచ్చునని అప్పుడు అనుకున్నారు. అప్రకారం జరిగింది.

### సమాన మడగలేదు

శ్రీ వేదాంతాచారిగారు రాజీమాటలప్పుడు రాజాగారికి నాల్గు స్థానము లడిగినారేకాని, పాతవిద్యార్థుల సంఖ్యతోపాటు రాజాగారి ప్రతినిధుల సంఖ్య ఉండవలెనన్న మాటగాని, కో అప్టు సభ్యులను, ఎన్నుకొనవలసినవారు, పాత విద్యార్థి అభ్యర్థులు, రాజాగారి అభ్యర్థులు తప్ప మరితరులు ఉండరాదనిగాని, వట్టిమాటయినా, ఉచ్ఛరించి వుండలేదు. ఈరెండువిషయములనుగూర్చి యిప్పుడు అంటున్నారే కాని, రాజీమాటలప్పుడు గాని, దరిమిల్లానగాని యిట్టిమాటలు అనియుండలేదు.

రాజీషరత్తులు వ్రాయునప్పుడు, అడ్వొకేటు శ్రీ రామస్వామయ్యగారి సలహాప్రకారం, రాజీ ప్రకారంఏర్పడే ప్రస్తుతపు కమిటీసంఖ్య వివరింపబడవలెనని చెప్పినందుకు, ఆ సంఖ్య వివరింపబడినదేగాని, ఏలాటి అంతరార్థములు మనస్సులో దాచిఉంచి ఆ విషయంవ్రాయబడి యుండలేదు.

### ముందే తీర్మానం

రాజీనామా కోర్టులో దాఖలు చేయుటకు ముందు కమిటీవారు మీటింగుచేసి, మున్ముందు నిర్మాణములో మార్పులుచేయుటకు కమిటీవారికుండు హక్కుకు భంగంలేకుండా, రాజీ షరత్తులకు ఒప్పుకొనునట్లు తీర్మానించినారు.

### అంగీకరించారు

ఈతీర్మానమునకు అప్పటిరాజాగారి ప్రతినిధులందరు వారి సమ్మతిని వెలిబుచ్చుచు, వారు సమ్మతించినట్లువారి మినిట్సులో చేవ్రాలుచేసినారు.

### వడ్డీగూడా ఇవ్వలేదు.

(3) మూడవ వివాద సారాంశము:—

రు 50,000 లు ఎండోమెంటుమీద రాజాగారు 1932 వ సంవత్సరము నవంబరునెలనుండి, కాలేజి కమిటీవారికి వడ్డీ ఇచ్చియుండనందున ఆ వడ్డీ షుమారు పదివేలరూపాయలకు మించిన మొత్తమును ఇచ్చివేయవలసినదిగానున్నూ, ఆ మొత్తమే రాజాగారికేరి బ్యాంకులో రెండవ డిపాజిటుగా ఉన్నదనిన్నీ ఆవిషయమురాజీనామాలో నమూదు చేయవలసినదిగానున్నూ కమిటీవారు వేదాంతాచారిగారిని కోరారు. అందుకు జవాబుగా శ్రీ వేదాంతాచారిగారు ఇట్లు జవాబు చెప్పారు. "ఈవిషయము రాజీనామాలోనమూదు చేయుట రాజాగారి ప్రతిష్ఠకు భంగముగా ఉంటుంది ఈ మొత్తం త్వరలో చెల్లించివేస్తాము, రాజాగారితరపున నావద్ద ఒకజాబు తీసుకొనవచ్చును" అని ఆచారిగారన్నారు. వారంతదూరం చెప్పుతున్నారని కమిటీవారు వారిమాటకు సమ్మతించిరి. రాజీనామా కోర్టులో దాఖలుచేయుటకు ముందే 1932 వ సంవత్సరం నవంబరునుండి రావలసినవడ్డీ త్వరలో చెల్లించే ఏర్పాటుచేస్తానని వేదాంతాచారిగారు జాబు వ్రాసియిచ్చినారు. కాని ఆవడ్డీ పదివేలూ చిల్లర ఈ ఘడియవరకు చెల్లించియుండలేదు. యిది మళ్లీ కోర్టుకెక్కాలనేమో దేముడా!

### 4, 6 అ కేసు తీర్మానం.

డిక్రీఅయింది. రాజీనామా తర్వాత ముందుఅనుకున్న ప్రకారం కమిటీవారు 1940 సం॥రం డిసెంబరు నెలలో విధానము మార్పులకు స్పెషల్ మీటింగు చేశారు. సంఖ్యను పండ్రెండునుండి పదునాల్గు చేశారు. ఇందులో రాజాగారికి నాల్గుస్థానాలిచ్చారు. కో అప్టెడ్ సంఖ్య అయిదునుండి మూడుచేశారు. పాతవిద్యార్థులసంఖ్య నాల్గునుండి ఆరుచేశారు. ఈమార్పు 1941 సంవత్సరము ఫిబ్రవరి నెలలో రెండవ స్పెషల్ మీటింగులో ఖాయపరిచారు. పాతవిద్యార్థులసంఖ్య ఆరుకు పెంచడం, రాజాగారిసంఖ్య నాల్గుచేయుడం, ఇది ఒకటే తీర్మానం. రెండుతీర్మానాలుకావు. ఈ తీర్మానం రాజాగారికి అప్పుడే తెలిపారు.

### రాజాఆక్షేపణ లేదు.

ఈరెండు స్పెషల్ మీటింగులకు రాజాగారి ప్రతినిధులందరు హాజరయ్యారు. వారి సమ్మతిని ప్రకటిస్తు,మినిట్సులో సంతకాలుగూడా చేసినారు వేదాంతాచారిగారికి తెలియకుండానే సంతకాలు చేశారా? పాతవిద్యార్థులకు ఆరుస్థానములు, రాజాగారికి నాల్గుస్థానములు యిచ్చుటలో రాజాగారి ప్రతినిధులు గూడ యేలాటి ఆక్షేపణ చేసియుండలేదు. అది 1940-1941 లో జరిగింది. ఈ మార్పును అప్పుడే శ్రీ రాజాగారికి కమిటీవారు తెలిపారు. వారు ఏమన్నా ఆక్షేపణచేసి యుండలేదు. 1942-వ సం॥రం మేనెలవరకు యే లాటి ఆక్షేపణలేదు.

### ఇద్దర్ని హెచ్చించారు.

సదరు మార్పు తీర్మానము ననుసరించి, శ్రీ రాజాగారు మరిద్దరు ప్రతినిధులను (1) శ్రీ వేదాంతాచారిగారినిన్నీ, (2) శ్రీ యం. పురుషోత్తంరావు గారినిన్నీ అప్పుడే నియమించారు. మార్పువిధానము కాపీలు ఈయిద్దరికి కూడా సప్లయి కాబడినవి. తర్వాత ఎన్నో మీటింగులుకాబడ్డవి. ఆ మీటింగులకు, శ్రీ వేదాంతాచారిగారు, ఇతర రాజాగారి ప్రతినిధులు, హాజరవుతూనే ఉండినారు. వారెవ్వరు ఏలాటి ఆక్షేపణచేసియుండలేదు.

### కాలేజి వాగ్దానం

ఈ మార్పుకు దరిమిల్లాన, శ్రీ రాజాగారు ఈ హాలుకు విచ్చేశారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు పారితోషికము లిచ్చినసభకు అగ్రాసనాధిపత్యమూ వహించారు. ఆసభలోనే కాలేజి త్వరలో ఫస్టుగ్రేడు కాలేజీచేయవలెనని ఆశయముతో

శ్రీ రాజాగారు స్వంత నోటితో చెప్పియున్నారు. అప్పుడుకూడా, నిర్మాణ మార్పు విషయమున వారి అసమ్మతిని సూచనరూపకము గానైన ఉచ్చరించలేదు. ఏ ప్రాతినోట యింకను గూర్చి ఆక్షేపణ వాక్యములు వెలువడలేదు 1942-వ సం॥రం మే నెల వరకు.

కాలేజి ప్రయత్నం.

ఇక ఫస్టుగ్రేడు కాలేజీ చేయవలెననెడి ఉద్దేశ్యము విషయంలో రెండు మాటలు చెప్పవలసి యున్నది.

రాజాగారు కాలేజీలో జరిగినసభలో అగ్రాసనాధిపతిగా పలికిన వాక్యముల ననుసరించి, సెక్రటరీగారు 1941-వ సంవత్సరం మే నెలలో వారికి ఫస్టుగ్రేడు కాలేజీ స్కీముము తయారు చేసి పంపినారు. ఆస్కీము అచ్చటనే వున్నది యింత వరకు నిద్రపోను.

ఆచారి ప్రవేశం.

1942 సంవత్సరం మే నెల పాల్గవ తేది, యీ విషయమై ఆలోచించుటకు కమిటీ సమావేశము య్యాను. శ్రీ వేదాంతాచారిగారు హాజరయి, మీటింగు వాయిదా వేయవలసినదిగా నన్నా, తాను ఈలోపల రాజాగారితో సంప్రతించవలె ననిన్నీ చెప్పినారు. నిర్మాణమార్పులో తనకు ఆక్షేపణవుంటినట్లు అప్పట్లోకూడా వారు చెప్పియుండలేదు.

మీటింగు తే 16 దీ వాయిదా వేయబడి, తిరుగా ఆచారిగారి కోర్కెమీదనే తే 19 దీకి కూడా వాయిదా వేయబడినది.

ఆక్షేపణ.

19 తేదిన ఆచారిగారు కమిటీ పదునాల్గు స్థానములలో రాజాగారికి సగము, అనగా ఏడుస్థానము లివ్వవలెను. ఈమార్పు చేసినగాని రాజాగారు ఫస్టుగ్రేడు కాలేజీకి సమ్మతించుటకు వీలులేదు, అని చెప్పారు. ఈమార్పు చేస్తేనేగాని ద్రవ్యసహాయము ఏమాత్రం చేసేదిన్నీ, రాజాగారు చెప్పడానికి వీలులేదుకూడా, ఆచారిగారు చెప్పారు. అందుమీద కమిటిలోని ఇతరసభ్యులు యూనివర్సిటీవారికి అఫిలియేషన్‌కు అర్జీ దాఖలు చేసుకోడానికి కాలం మించిపోవుచున్నది, తక్షణం అర్జీ పెట్టుదాము, రాజాగారి కోర్కెలు తర్వాత ఆలోచించవచ్చును, అని చెప్పారు. ఇదా వం రాజాగారి కోర్కె ప్రకారం మార్చిందాకా, అర్జీ పెట్టడానికికూడా రాజాగారు ఒప్పుకోరు, అని ఆచార్లుగారు అన్నారు.

కాలేజీ తీర్మానం.

ఇది అక్రమంగాతోచి కమిటీ సభ్యులలో ఒక్కరగు శ్రీ యం. యస్. నరసింహారావు గారు అర్జీ పెట్టవలయునన్న తీర్మానాన్ని ఉపపాదించినారు. శ్రీ కె. వెంకటరత్నం నాయుడుగారు బలపరచినారు. తరువాత, శ్రీ వేదాంతచారిగారు, ఇతర రాజాగారి ప్రతినిధులు వారిఅసమ్మతిని తెలుపుచు తక్షణమే మీటింగులోనుంచి వెళ్లిపోయినారు.

సమానంగా అనలేదు.

ఈ 19 తేది మీటింగులోకూడా, సంఖ్యలో సగము రాజాగారికి ఇవ్వవలెనని ఆచారిగారు అడిగినారేకాని, ప్రాతవిద్యార్థులతోపాటు సమానంగా రాజాగారికి స్థానములివ్వమనిగాని, ఇది వరకు చేసిన నిర్మాణ మార్పులో రాజాగారికి ఆక్షేపణ ఉన్నదనిగాని తెలుపలేదు.

దర్శనానికి జాబు.

19వ తేది మీటింగులో రాజాగారినిదర్శించి మాట్లాడేటందుకు ఒక ఉపసంఘం ఏర్పరిచారు. ఈ ఉపసంఘంలో ప్రెసిడెంటు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు, సెక్రటరీ శ్రీ రా. సా. ఒ. విశ్వనాథరావుగారు ట్రెజరరు యం. యస్. నరసింహారావు, శ్రీ కే బాల దశరథరామిరెడ్డిగారు ఉన్నారు. ఈ ఉపసంఘం ఇతర దాతలనుకూడ దర్శించుటకున్నూ, ఫస్టుగ్రేడు చేయుటకు కావలసిన ఇతర కార్యములు చేయుటకున్నూ నియమింపబడినది. ఈ తీర్మానాన్ని, సెక్రటరీగారు రాజాగారికి పంపుచూ, ఇంటర్వ్యూ కోరినారు.

తిరస్కారం.

దర్శనం ఇచ్చుటకు నిరాకరించుచూ తే 25-5-42 దిన రాజాగారి హుజూర్ ఆఫీసరు అనే ఒకే ఉద్యోగి జవాబు ఇచ్చారు. కమిటీవారు (రెండుసంవత్సరముల క్రిందట) చేసిన తీర్మానము ప్రకారము పాత విద్యార్థులసంఖ్య నాల్గునుంచి ఆరుకు అక్రమముగా హెచ్చించబడినదనిన్నీ, పాతవిద్యార్థులతోపాటు తన నామినీలసంఖ్య ఉండవలసి ఉన్నదనిన్నీ, ఇందువల్ల రాజాగారికి అపకారము జరిగినదనిన్నీ, ఈ అపకారం కమిటీవారు సవరించేటంతవరకు దర్శనమిచ్చుటకు వీలులేదనిన్నీ మొదలగు అంశములు ఆ జాబులో వ్రాయబడినవి.

కమీషన్ ఆహ్వానం.

తే 2-6-42 దిన వారియొక్క తీర్మానము శ్రీ వేదాంతచారిగారు మొదలగువారిఅనుమతితో నే అంగీకరించబడ్డది! అది ఏమనగా:- ఉపసంఘము వారు, కమిటీతరఫున కమీషన్ వారిని ఆహ్వానించవలెను, వారితో సంప్రతించి, వారు అడుగు ప్రశ్నలకు సమాధానము చెప్పవలెను. అని,

"ఆంధ్రప్రజ" శ్రేయోభిలాషి చెప్పడంలో, కమీషన్ విషయమంతా "రహస్యం"గా జరిపినట్లుఅభిప్రాయపడ్డారు. ఇందులో రహస్య మేమిటో పాఠకులే వూహించాలె.

కమీషన్ సిఫార్సు.

కమీషన్ సభ్యులు ప్రతివారు మిక్కిలి ఉత్సాహంతో ఫస్టుగ్రేడు చేయుమని సిండికేటువారికి సిఫార్సు చేసినారు.

సిండికేటుకు నోటీసు.

సిండికేటుమీటింగు 13 తేది జరిగినది. ఆ ముందటి దినం శ్రీ రాజాగారు వైస్ ఛాన్సలరుగారికి రిజిస్టరునోటీసు ఇచ్చి అడ్డుతగిలారు. చేతికివచ్చిన పండును [illegible]. పండు ఇప్పుడు గాలిలోఉంది. తిరుగా చేతులో పడుతుందో, దేవునిదయ ఉంటే!

*

50 వేల తప్పిల్లు.

రు 50,000 లు ఎండోమెంటు విషయము కొన్నితప్పిల్లు నివేదించి ముగిస్తా.

(1) దాత రాజాగారి తాతగారు; సుమారు 40 సం॥ల క్రిందట జరిగినది.

(2) 1940-వ సం॥రం జిల్లాకోర్టు దావాలో ప్రస్తుతం రాజాగారు తాతగారిది దానం కాదని, ద్రవ్యం తన స్వంతమని వాదించారు.

(3) ఇదివరలో చాలాకాలం క్రిందట రాజాగారి యాజమాన్యంక్రింద ముద్రించబడిన వెంకటగిరి రాజులచరిత్రలో, యీ యాభైవేల రూపాయలు సంస్థకు యివ్వబడినవని వ్రాయబడియున్నది.